# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 22 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## జీహెచ్ఎంసీ మునిసిపల్ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి



2

## గ్రామసభల్లో పథకాలకు ప్రజల దరఖాస్తులు

డ్రాఫ్ట్ లిస్ట్ చదివి వినిపించిన అధికారులు



2

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి

సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు



2



# 24వరకు గ్రామ సభలు

- 4 పథకాల కోసం అర్హుల గుర్తింపు
- అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ
- గ్రామసభల్లో జాబితా ప్రదర్శన.. 26న పథకాల ప్రారంభం

**వైరా, జనవరి 21 (నినాదం న్యూస్):** నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభల నిర్వహణకు వేళైంది. ఇందిరమ్మ ఇళ్లు రైతుభరోసా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధంచేయనున్నారు.

సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. ప్రజాపాలన, కులగణన సర్వేతోపాటు మిగతా2లో

## 24వరకు గ్రామ సభలు

(మొదటిపేజీ తరువాయి..)

2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టనున్నారు. ఇదిలాఉండగా.. సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు.

## గ్రామసభల్లో పథకాలకు ప్రజల దరఖాస్తులు

- డ్రాఫ్ట్ లిస్ట్ చదివి వినిపించిన అధికారులు








**భీమదేవరపల్లి, జనవరి 21 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మంగళవారం ,భీమదేవరపల్లి,బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పుర్, కొత్తకొండ, రాంనగర్, రసూల్ పల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాల డ్రాఫ్ట్ లిస్ట్ అయశాఖ ల అధికారులు చదివి వినిపించారు.అందులో పేర్లులేని వారు అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొంది. గ్రామ సభ జరిగే ప్రతి గ్రామానికి ఒక మండల స్థాయి అధికారిని ఇన్చార్జిగా నియమిస్తూ, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ, రెవెన్యూ, మొదలగు శాఖల అధికారులను ఒక్కొక్కరిని ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్నిచోట్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేరు లేదని ఆందోళన వ్యక్తం చేసారు.మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పారు. డ్రాప్ టు లిస్టు పైన అభ్యంతరాలు ఉన్న అర్హుల పేరు లేకుండా మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలపడంతో ప్రజలు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు.

### జీహెచ్ఎంసీ మునిసిపల్ కార్మికులందరినీ

# పర్మనెంట్ చేయాలి

- కనీస వేతనం 26వేలు అమలుచేయాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో చలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంను జయప్రదం చేయండి
- కీలుకానీ లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, జనవరి 21 (నినాదం న్యూస్)** జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికులందర్ ని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కాని లక్ష్మణ్ తెలిపారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని జిహెచ్ఎంసి కార్మికులతో కలిసి సూరారం డివిజన్ సంజయ్ గాంధీ నగర్ వార్డ్ కార్యాలయం వద్ద కరపత్రం విడుదల చేశారు. అనంతరం సిఐటియు కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 100 మంది, కార్పొరేషన్ డివిజన్లో 20వేల మంది మున్సిపల్ సిబ్బంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ఎమ్ ఆర్ ఫిక్స్ పై తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారు. సంవత్సరాల తరబడి విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ కనీస వేతనాలు అమలు కావడం లేదు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు ఇవ్వడం లేదు. అనేక మున్సిపల్ కార్పొరేషన్లలో కార్మికులకు ఎలాంటి రక్షణ సదుపాయాలు కల్పించకపోవడంతో పనిచేసే క్రమంలో ప్రమాదాలు జరిగి అనేకమంది మరణిస్తున్నారు. అటువంటి వారికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పారిశుద్ధ్య కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, శాశ్వతమైన పనులకు శాశ్వతమైన కార్మికులను నియమించాలని భారత రాజ్యాంగం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటి అమలుకు నోచుకోవడం లేదు. జిహెచ్ఎంసి మున్సిపల్ కార్మికుల పర్మనెంట్, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలుకై, జిహెచ్ఎంసిలో పనిచేస్తున్న ఇల్లు లేని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలి, దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఇవ్వాలి, జిహెచ్ఎంసి సూపర్వైజర్లకు ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలను 35 వేలకు పెంచాలి. పెట్రోల్ అలవెన్సు ఇవ్వాలి, జిహెచ్ఎంసి పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి వయసు పైబడిన వారు ప్రమాదం జరిగి మరణించిన వారు, లాంగ్ ఆఫ్సెంట్స్ పెట్టుకున్న వారు సుమారు 3000 మంది కుటుంబ సభ్యులకు పని కల్పించాలని సూచించారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలి 2025 జనవరి 22న గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం వద్ద జరుగుతున్న మహాధర్నాను మునిసిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఈ దేవదానం, సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య, మున్సిపల్ కార్మికులు కౌసల్య, రాములమ్మ, పెంటమ్మ, ధనమ్మ, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి

**మెదక్ ప్రతినిధి జనవరి 21( నినాదం న్యూస్):** జిల్లాలో ముమ్మరంగా మున్సి పాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ , కలెక్టర్ రాహుల్ రాజ్. మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మంగళవారం క్షేత్రస్థాయి గ్రామ సభలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 162 గ్రామ పంచాయతీలు,ప్రజా పాలన గ్రామసభ, 21 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తు్న్నట్లు తెలిపారు.ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థా యిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతి, మున్సిపల్ వార్డుల ల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభ లలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాభితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అబ్యంత రాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరకాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబా లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్దారించామని, పేరు రాని



అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబా టులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయా ల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు. ఇట్టి పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అట్టి వివరాలు రిజిస్టర్ లో నమోదు లు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర. ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరకాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాభితాపై అభ్యంతరాలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదువి పినిపించారు.ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి

- గామసభల్లో అధికారులకు సహకరించండి
- లిస్టులో పేరు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అర్హులైన ప్రతి ఒక్కరు మళ్ళీ దరఖాస్తు చేసుకోండి
- నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎక్కడైనా అన్యాయం జరిగితే నా దృష్టికి తీసుకురండి
- నియోజకవర్గ ప్రజలకు వోడితల ప్రణవ్ భరోసా



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ భరోసా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ, వార్డు సభలో అధికారులకు సహకరిస్తూ దరఖాస్తులు చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు రాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ లిస్టు ఫైనల్ కాదని లిస్టులో పేరు లేని అర్హులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఆయన తెలిపారు. కావాలని కొంతమంది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నిజమైన అర్హులను ప్రభుత్వం గుర్తించి తప్పకుండా వారికి న్యాయం చేస్తుందని ఆయన తెలిపారు. ఒక నియోజకవర్గానికి మొదటి విడత 3 వేల ఇండ్లను ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందేనని అందులో భాగంగా ప్రతి గ్రామం నుండి మొదటి విడుదల 10 నుండి 20 వరకు ఇండ్లను మంజూరు చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఉదాహరణకు ఒక గ్రామంలో అర్హులైన జాబితా 200 మంది ఉంటే ఒకేసారి అందరికీ ఇండ్లు మంజూరు కావని విడతలవారీగా వారికి ఇండ్లకు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. లిస్టులో పేరు రానంత మాత్రాన వాళ్లు అనర్హులు కాదని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఖచ్చితంగా వారికి న్యాయం జరుగుతుందని ప్రణవ్ తెలిపారు. ప్రజా పాలనలో అవినీతికి ఆస్కారం ఉండదని అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు న్యాయం చేస్తారని ఎక్కడైనా అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని ఈ విషయంపై స్థానిక కాంగ్రెస్ నేతలు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులకు అండగా ఉండి వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు తావు లేదని ఎవరిని నమ్మి మోసపోవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి పథకాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. మంగళవారం మొదలైన గ్రామ వార్డు సభల్లో అక్కడక్కడ చిన్నచిన్న గందరగోళాలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని ఎవరో ఏదో చెప్పారని ఆందోళన చేస్తే నష్టపోయేది మీరే అని ఆయన తెలిపారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్ ):**జిల్లాలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా సిద్ధం చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ- ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా మిషన్ భగీరథ, అటవీ, విద్య, బ్యాంకింగ్, పశు వైద్య శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘాల అధికారులు వేడుకలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, అనది, కాంులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్చాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యతో గొడవ మద్యం మత్తులో ఇంటికి నిప్పంటించిన భర్త



**జమ్మికుంట, జనవరి 21 (నినాదం న్యూస్):** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ కారణంగా ఓ వ్యక్తి అర్ధరాత్రి పురుగుల మందు తాగి ఇంటికి నిప్పంటించుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన కరీంనగర్ జిల్లాలోని ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన సందగళ్ళ సాంబయ్య (55) వ్యక్తి కుటుంబ కలహాలతో భార్యతో గొడవపడి అర్ధరాత్రి ఒంటిగంటకు పురుగుల మందు తాగి ఇంటికి నిప్పంటించుకున్నాడు, రాత్రి సమయంలో చూసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా రూరల్ సిఐ కిషోర్, ఎస్సై రాజ్ కుమార్, సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందిని సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసు ఫైర్ సిబ్బందితో కలిసి మంటలు ఆర్పించారు, అలాగే తలుపులు బద్దలు కొట్టి పురుగుల మందు తాగి ఇంట్లోనే ఉన్న సాంబయ్యను ఒక అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు, మద్యం మత్తులో ఇంటికి నిప్పంటించినట్లు పోలీసులు తెలిపారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 21(నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొనారు. మంగళవారం శ్రీరాంపూర్ లోని 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలను పొందేందుకు దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించేందుకు వార్డు సభలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్దిదారుల ఎంపిక క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ కమిషనర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదారణ చూసి

# ఓర్వలేక తప్పుడు ప్రచారం

### - పుర చైర్మన్ సుర్మిళ్ళ వేణు




మంచిర్యాల ప్రతినిధి, జనవరి 21 (నినాదం న్యూస్): ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని నస్పూర్ పుర చైర్మన్ సుర్మిళ్ళ వేణు పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్ మున్సిపాలిటీ లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు టిఆర్ఎస్ పార్టీకి చెందిన కందుల ప్రశాంత్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేస్తే ఈ సంఘటన ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారు ఉద్దేశపూర్వకంగానే అరెస్టు చేయించారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంఘటనను కాంగ్రెస్ పార్టీలోని మేము పూర్తిగా ఖండిస్తూమని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజకవర్గం లో ఏ సంఘటన జరిగిన మా ఎమ్మెల్యే గారికి ఉద్దేశించి మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. చందుల ప్రశాంత్ అనే వ్యక్తి మీద అదే వార్డుకు చెందిన దుర్గం వెంకటేశ్వర్లు ఇంట్లోకి చొరబడి సెల్ ఫోన్, లాప్టాప్ ను తీసుకొని వారి తల్లిదండ్రులను ఇష్టం వచ్చినట్లు తిడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని కులం పేరుతో దూషించాడని పేర్కొన్నారు. వెంటనే బాధిత కుటుంబ సభ్యులైనటువంటి వెంకటేశ్వర్లు మరియు వారి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించి పోలీస్ స్టేషన్లో చందుల ప్రశాంత్ పై ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఇది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మరియు నాయకులు కావలసుకొని కందుల ప్రశాంత్ పై ఫిర్యాదు చేశారని తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని పేర్కొన్నారు.

## ఆశాలకు రూ.18000 వేతనం ఇవ్వాలి

### -సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 21, (నినాదం న్యూస్):** ఆశాలకు రూ. 18000 వేతనం అందించాలని సిఐటియు జిల్లా నాయకులు చల్లూరి దేవదాస్,ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సమ్మక్క ,శోభ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పలు సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పేర్కొన్నారు. ప్రమోషన్, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు

## ఎలక్ట్రికల్ వస్తువుల బహుకరణ



**చౌటుప్పల్,జనవరి21 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాత రావుల శివ ఎలక్ట్రికల్ వస్తువులను బహుకరించారు. తాను చదువుకున్న పాఠశాలలో ఎలక్ట్రికల్ ఇబ్బందులను తెలుసుకొని వారికి కావాల్సిన ఫ్యాన్లు, ట్యూబ్లైట్స్, సర్వీస్ వైర్, వైరింగ్ పైప్స్ మొదలగు వస్తువులనూ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భార్గవి శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేతారాజు అచ్చయ్య,పందుల రాజేష్, సమకూర యాదయ్య,ఇప్ప వెంకటేష్,బత్తుల లింగస్వామి,ఉదరి మహేష్,బొల్లమోని శ్రీకాంత్,కేతారాజు శ్రీకాంత్, సమకూర మధు,రావుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలనలో మిషన్ భగీరథపై పర్యవేక్షణ కరువు : మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 21 (నినాదం న్యూస్)** కాంగ్రెస్ పాలనలో మిషన్ భగీరథ పై పర్యవేక్షణ కరువైందని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపడితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పట్ల నిర్లక్ష్యం వహించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సూర్యాపేటకు కేటాయించిన నీటిని అక్రమంగా కోదాడ. పట్టనానికి తరలించక పోతున్నారని మండిపడ్డారు. గతంలో జిల్లా మంత్రిగా గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ప్రతినిత్యం అధికారులతో రివ్యూలు పెడుతూ అధికారులను సమన్వయ చేసి త్రాగునీటి సమస్య లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేవారని గుర్తు చేశారు. సూర్యాపేట పట్టణంలో ఏ సమయంలో నల్ల నీరు వస్తుందో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. రానున్న వేసవికాలంను దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## ఆలయ నిర్మాణం కొరకు, విగ్నేష్ గౌడ్ విరాళం



**చేవెళ్ల (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల పరిధి తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణనికి బిఆరెస్ నాయకులు విగ్నేష్ గౌడ్ 51 వేల రూపాయల చెక్కును, ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళం అందించడం నా అదృష్టమని అన్నారు. గ్రామంలోని ప్రజలు ఆలయ కమిటీ నిర్వాహకులు వారికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాలహొన్నారు.

# లిస్టులో మా పేర్లు ఎక్కడ...?

- అర్హత ఉన్నప్పుడు మా పేర్లు ఎందుకు రాలేదంటూ ప్రశ్నల వర్షం - ఏ ప్రతిపాదికన అర్హులను కేటాయించారు
- భూస్వాముల, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యుల పేర్లు ఎలా వచ్చాయి - అధికారులను నిలదీసిన గ్రామస్తులు
- రానివారు మరలా దరఖాస్తు చేసుకోవచ్చని నచ్చజెప్పే ప్రయత్నం - సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ
- ఎవరు ఆందోళన చెందొద్దంటూ పేర్కొన్న కాంగ్రెస్ నాయకులు



**కోదాడ /రూరల్/అనంతగిరి, జనవరి 21(నినాదం న్యూస్):** స్థానిక సంస్థలకు వెళ్లే సమయంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని భావించి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో భాగంగా అర్హులను కేటాయించేందుకు గ్రామ సభలను ఏర్పాటు చేసింది. కానీ ఈ గ్రామ సభలు రసభాసగా మారాయి.కోదాడ మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు, అడ్లూరు, అల్వాల్ పురం అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రామాల లో అధికారులు మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలు వేడెక్కాయి. ఈ సందర్భంగా గ్రామసభలో గతంలో సంక్షేమ పథకాల కు అప్లై చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది. అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఆ గ్రామ నాయకులు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు.

అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు గ్రామస్తులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం తప్పనిసరిగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తుందని అనంతగిరి మండలం కాంగ్రెస్ నాయకులు కొండపల్లి వాసు ,డేగ కొండయ్య పేర్కొన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో వారు పాల్గొని ప్రజలకు నచ్చ చెప్పారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లు వాజిద్ అలీ, హిమబిందు ఎంపీడీవోలు రామచంద్రరావు, సుష్మ డిప్యూటీ తాసిల్దార్ సూరయ్య ,ఎంపీఓ పాండురంగన్న, ఏఓ రజని, అందే సతీష్, నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ భవనం ప్రారంభం ఎన్నడూ..?

### బ్యాంకు నిర్మాణం కంప్లీట్ - ఇరుకు గదుల్లో సిబ్బంది విధులు - రైతులు... పాలకవర్గానికి తప్పని తిప్పలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించనట్లుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ (పీఏసీఎస్) కార్యాలయ భవనం, గోదాం, బ్యాంకు పరిస్థితి... నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. గత ప్రభుత్వ హయాంలో నాబార్డ్ నిధులతో పీఏసీఎస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఏడాది కాలంలోనే అన్ని హంగులతో పూర్తి చేశారు. నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోవ డం లేదు. ఇప్పటి వరకు ఇరుకైన భవనంలోనే బ్యాంకు నిర్వహణ జరుగుతుం డటంతో ఇటు రైతులు, అటు సంఘ పాలకవర్గ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన దుస్థితి నెలకొంది.

**2022లో భవన నిర్మాణానికి శంఖుస్థాపన..**

మండల కేంద్రంలో పీఏసీఎస్ ఇరుకు భవనంలో కొనసాగుతుండటంతో 2022లో అప్పటి ప్రభుత్వ హయాంలో సుమారు 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంతో పాటు, బ్యాంకు, పీఏసీఎస్ భవనం, నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. పీఏసీఎస్ చైర్మన్ సోమశాంత కుమార్ ప్రత్యేక చొరవతో నాబార్డ్ సహకారంతో రూ.73.50 లక్షలు నిధులు మంజూరు చేయించారు. అనంతరం భవన నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులతో మాట్లాడి భూమిని కేటాయించి పనులు ప్రారంభించారు. డీఎంఎఫ్టీ ద్వారా రూ.30లక్షల నిధులతో ప్రహారీగోడ నిర్మాణం సైతం పూర్తి చేశారు. పీఏసీఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన ఏడాది కాలంలోనే భవనం, గోదాంల నిర్మాణం పూర్తి చేశారు.

**రైతులు...పాలకవర్గ సభ్యులకు ఇబ్బందులు...**

ఇరుకైన భవనంలోనే సంఘ కార్యాలయం, గోదాం నిర్వహణ, బ్యాంకు నిర్వహణ కొనసాగుతుండటంతో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇవన్నీ ఒకే భవనంలో కార్యాలయ నిర్వహణ కొనసాగుతుండడంతో వసతులు, సౌకర్యాలు లేక సిబ్బంది, పాలకవర్గ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నూతన భవనం ప్రారంభం అయితే తమ ఇబ్బందులు తొలగిపోతాయని ఆశించిన రైతులు, పాలకవర్గ సభ్యులకు ఏడాదిగా నిరాశే ఎదురవుతోంది.

**ప్రారంభానికి ఎదురుచూపులే...**

పీఏసీఎస్ భవన నిర్మాణం పూర్తయినా ఇంకా ప్రారంభానికి నోచుకోవడం లేదు. భవనం ప్రారంభోత్సవంలో కాలయాపన జరుగుతోందని ప్రచారం జరుగుతోంది.

ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్పందించి భవనం ప్రారంభోత్సవానికి సహకరించాలని పీఏసీఎస్ చైర్మన్ శాంతకుమార్ కోరారు. ఇప్పటికే మంత్రి, కలెక్టర్, డీఎస్ఓ లను కలిసి నూతన భవనాన్ని ప్రారంభించాలని కోరినట్లు చైర్మన్ తెలిపారు.

## మంద కృష్ణ మాదిగని అవమానించిన వారిని అరెస్ట్ చేయాలి

### గుగ్గిళ్ల సురేష్ మాదిగ



**మంగపేట, జనవరి 21 ( నినాదం న్యూస్ ) :** మందకృష్ణ మాదిగని కించపరిచే విధంగా అవమానకరంగా మాట్లాడిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం మంగపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరగడమే సామాజిక న్యాయమే ధ్యేయంగా మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా సమాజం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసుల రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మంగపేట మండల నాయకులు గుండేటి సత్యం మాదిగ, లంజపెల్లి రాజు మాదిగ, లంజపెల్లి రవీందర్ మాదిగ, లంజపెల్లి సమ్మయ్య, లంజపెల్లి తరుణ్ మాదిగ, లంజపెల్లి సిద్దు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సు బీమా క్లెయిమ్ అందచేత



**నర్సంపేట, జనవరి 21(నినాదం):**
దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఐలి రవిందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. కీ శే. రవీందర్ శ్రీరామ్ లైఫ ఇన్సూరెన్సు నందు నాలుగు సంవత్సరాల క్రితం 51000/- వార్షిక ప్రీమియంతో పాలసీ తీసుకున్నారు.పాలసీకి సంబంధించిన క్లెయిమ్ కీశే. రవీందర్ నామినీ అయినటువంటి మురళీకృష్ణ కు 5 లక్షల 60 వేల రూపాయల క్లెయిమ్ మొత్తమును మంగళవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ త్వరిత గతిన క్లెయిమ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు,ఉద్యోగులు గాజు శివాజీ, డి.ఓరాజుకుమార్, మహేందర్, రమేష్ మరియు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. దుగ్గొండి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఐలి రవిందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. కీ శే. రవీందర్ శ్రీరామ్ లైఫ ఇన్సూరెన్సు నందు నాలుగు సంవత్సరాల క్రితం 51000/- వార్షిక ప్రీమియంతో పాలసీ తీసుకున్నారు.పాలసీకి సంబంధించిన క్లెయిమ్ కీశే. రవీందర్ నామినీ అయినటువంటి మురళీకృష్ణ కు 5 లక్షల 60 వేల రూపాయల క్లెయిమ్ మొత్తమును మంగళవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ త్వరిత గతిన క్లెయిమ్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు,ఉద్యోగులు గాజు శివాజీ, డి.ఓరాజు కుమార్, మహేందర్,రమేష్ మరియు వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సంవిధాన్ అభియాన్ కార్యక్రమ వర్క్ షాప్



**నర్సంపేట, జనవరి 21(నినాదం ):**జనవరి 21 నుండి 26 వరకు భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా స్థాయి కార్యశాల ధర్మారంలో మంగళవారం జరిగింది. జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగినజిల్లా స్తాయి సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగాబీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు హాజరై ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతరత్న అవార్డు అవార్డు ఇవ్వలేకపోవడం దురదృష్టకరమన్నారు.అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు.పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా 75 సవరణలు చేయడం జరిగిందని,బీజేపీ మాత్రం భారత రాజ్యాంగంలో భారతదేశ అభివృద్ధికై ఎనిమిది మాత్రమే సవరణలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జనవరి 21 నుండి 26 వరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,ముఖ్య నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, నర్సంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల అధ్యక్షులు, యువ మోర్చా నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు ఇవే

**భీమదేవరపల్లి జనవరి 21 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని భీమదేవరపల్లి గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 68, డ్రాఫ్ట్ లిస్ట్ 52, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు 125, డ్రాఫ్ట్ లిస్ట్ 227, రైతు భరోసా కోసం దరఖాస్తులు 06, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు 116, డ్రాఫ్ట్ లిస్ట్ 109, బొల్లోనిపల్లి గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 14, డ్రాఫ్ట్ లిస్టు 18, ఇందిరమ్మ ఇండ్ల డ్రాఫ్ట్ లిస్టు 89, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డ్రాఫ్ట్ లిస్ట్ 02, గాంధీనగర్ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 65 దరఖాస్తులు, డ్రాప్ లిస్ట్ 23, ఇందిరమ్మ ఇండ్లు 40, డ్రాఫ్ట్ లిస్ట్ 290, రైతు భరోసా (నిల్) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12, డ్రాఫ్ట్ లిస్ట్ 57, కొప్పూరు గ్రామంలో రేషన్ కార్డులు 88, డ్రాఫ్ట్ లిస్టు 67, ఇందిరమ్మ ఇండ్లు 56, డ్రాఫ్ట్ లిస్టు 237, రైతు భరోసా 09, డ్రాఫ్ట్ లిస్ట్ 12, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, డ్రాఫ్ట్ లిస్ట్ 66, కొత్తకొండ గ్రామంలో రేషన్ కార్డులు 169, డ్రాఫ్ట్ లిస్ట్ 98, ఇందిరమ్మ ఇండ్లు 87, డ్రాఫ్ట్ లిస్ట్ 432, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, డ్రాఫ్ట్ లిస్టు 57, రాంనగర్ గ్రామంలో రేషన్ కార్డులు 32, డ్రాఫ్ట్ లిస్టు 45,



ఇందిరమ్మ ఇండ్లు 13, డ్రాఫ్ట్ లిస్టు 145, రైతు భరోసా 01, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17, డ్రాఫ్ట్ లిస్ట్ 66,
రసూల్ పల్లి గ్రామంలో రేషన్ కార్డులు 21, డ్రాఫ్ట్ లిస్టు 38, ఇందిరమ్మ ఇండ్లు 11, డ్రాఫ్ట్ లిస్ట్ 105, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 01, డ్రాఫ్ట్ లిస్ట్ 24 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.



## మారక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**అల్వాల్, (నినాదం న్యూస్):**
తిరుమలగిరిలోని ఆర్మీ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు మారకద్రవ్యాల అంశంపై తెలంగాణ మాదకద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డిఎస్పి శివనాయుడు,శంకర్ యాదవ్ లు పాల్గొని విద్యార్థులకు మా రకద్రవ్యాలు తీసుకోవడం మూలంగా జరిగే దుష్పరిణామాలను గురించి వివరించారు. ఇటీవల కాలంలో పాఠశాల కళాశాల విద్యార్థులు మారకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్న నేపథ్యంలో వారిలో అవగాహన కల్పించాలన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారుతెలిపారు. మా రకద్రవ్యాలు మనిషిలోని పరివర్తనను పూర్తిగా నశింపజేసి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటెక్ బ్యూరో ఆధ్వర్యంలో మారకద్రవ్యాల నిర్మూలనకై కృషి చేస్తున్నట్లు అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి మారక ద్రవ్యాల లు వాడొద్దని పోస్టర్లను పాఠశాలల్లో అంటించారు. ఆర్మీ పబ్లిక్ పాఠశాల కౌన్సిలర్ డాక్టర్ సుధా మేనన్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

# పోలీస్ పహారా మధ్య గ్రామసభలు

**హైదరాబాద్,జనవరి 21(నినాదం):** ప్రజాపాలన కాదు, వీరిది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. వీరి సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా వీరీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని అన్నారు. ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదని హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో, మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే

**ప్రజా వ్యతిరేకతకు ఇదే నిదర్శనం**
**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు.ఎన్నికల ముందు హావిరీలిస్తం.. అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు.. అర్హులైన అందరికీ ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని.. ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు.వీరిరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా.. ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా.. పంట బోనస్ ఇవ్వడం దగా.. రైతు భరోసా అమలు దగా.. రేషన్ కార్డుల జారీ దగా.. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా అని హరీశ్‌రావు మండిపడ్డారు. ఏడాది కాలంలో వీరీరు చేసిన దగాను ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. వీరీరు చేసిన మోసాన్ని, నయవంచనను ప్రజలు తెలుసుకున్నారని తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తున్నారని ధ్వజమెత్తారు. నేడు యావత్ తెలంగాణ ఏకమై వీరీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నదని.. అడుగడుగునా ప్రశ్నిస్తున్నదని అన్నారు. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు.. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు. వీరీ రాక్షస పాలనలో విసిగి, వేసారిపోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించక ముందే కళ్లు తెరవండని హితవు పలికారు. ప్రతిపక్షాల వీరీద బురదజల్లడం మాని పరిపాలన వీరీద దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల హావిరీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# నగర మేయర్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం

**ఎమ్మెల్యే తలసాని నివాసంలో కార్పోరేటర్ల భేటీ.. హాజరైన నగర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్,జనవరి 21(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకొంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆ పార్టీ నిర్ణయించింది. మంగళవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ నివాసంలో నగర ఎమ్మెల్యేలు దాదాపు రెండు గంటల పాటు సమావేశమై.. ఈ అంశంపై చర్చించారు. అందులోభాగంగా జీహెచ్ఎంసీలో తమకున్న కార్పొరేటర్ల సంఖ్య బలంతోపాటు అవిశ్వాసం పెట్టేందుకు సంఖ్య ఎంత అవసరమనే కోణంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు చర్చించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు మినహా మిగతా సభ్యులను ఎలా సమకూర్చుకోవాలనే అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. అలాగే.. జీహెచ్ఎంసీపై పట్టు జారకుండా ఉండేదుకు బీఆర్ఎస్ పార్టీ తీవ్ర కసరత్తు చేస్తోంది. 2020, డిసెంబర్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం.. భారీగా డివిజన్లను కైవసం చేసుకొంది. దీంతో బంజారా హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా జీ విజయలక్ష్మీ ఎన్నికయ్యారు. ఆమె బీఆర్ఎస్ పార్టీ సీనియర్



నేత కేకే కుమార్తె కూడా కావడంతో.. గద్వాల్ విజయలక్ష్మీని మేయర్ పదవి వరించింది. అయితే 2023 ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా బీఆర్ఎస్‌లోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సైతం హస్తం గూటికి చేరారు. లా బీఆర్ఎస్ పార్టీకి కేకేతోపాటు ఆయన కుమార్తె, మేయర్ జీ విజయలక్ష్మీ రాజీనామా చేసి... హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించారు. ఈ నేపథ్యంలో మేయర్ జీ విజయలక్ష్మీపై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేపట్టింది. అదీకాక ఈ ఏడాది చివరకు జీహెచ్ఎంసీ కౌన్సిల్ పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో మళ్లీ జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. దీంతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి తన సత్తా చాటాలని బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వం సంకల్పించింది. రోవైపు గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు డివిజన్లను మాత్రమే గెలుచుకొంది. కానీ రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వారి సంఖ్య19కి చేరింది. మరోవైపు ఈ ఏడాది చివరల్లో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు. ఇంకోవైపు గతేడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సైతం కాంగ్రెస్, బీజేపీలు సరి సమానంగా ఎంపీ స్థానాలను గెలుచుకొన్నాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు సైతం దక్కలేదు. అలాగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సైతం మేయర్ పీఠం హస్తగతం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పక్కా ప్రణాళిలతో సిద్ధమవుతోన్నారు.

# కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం

**పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్ షూట్**

**కాళేశ్వరం,జనవరి21(ఆర్ఎన్ఎ):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర ఆలయంలో అపచారం జరిగింది. సాధారణంగా ఆలయంలో సెల్‌ఫోన్‌తోనే ఫొటోలు, వీడియోలు చిత్రీకరించనివ్వరు. అలాంటిది ప్రముఖ పుణ్యక్షేత్రంలో పెద్ద పెద్ద కెమెరాలతో ఓ ప్రైవేటు ఆల్బమ్‌ను షూట్ చేశారు. గుడి తలుపులు మూసేసి మరీ గర్భగుడిలో ప్రైవేటు ఆల్బమ్‌ను చిత్రీకరించారు. ఇందుకోసం దర్శనానికి వచ్చిన భక్తులనుసైతం బయటే నిలిపివేయడం గమనార్హం. ఈ ఘటనపై భక్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భక్తులను నిలిపివేసి మరి ఆలయ గర్భగుడిలో ఓ ప్రైవేటు ఆల్బమ్ చిత్రీకరిస్తున్నప్పటికీ దేవాదాయ శాఖ అధికారులు పట్టించుకోకపో వడంపై భక్తులు మండిపడుతున్నారు.ఆలయ పవిత్రతను అధికా రులు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యలైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ ఆలయం ఉంది. త్రిలింగాల్లో ఇది ఒక ప్రదేశం



(ద్రాక్షారామం, శ్రీశ్కెలం). కాళేశ్వరాలయానికి ముక్తేశ్వరాలయం అని పేరు. ఈఆలయంలో ఒకే వేదికపై రెండు శివలింగాలు ప్రతిష్ఠించబడి నవి. ఒక శివలింగా నికి కాళేశ్వరుడు, రెండో లింగా నికి ముక్తేశ్వరుడు అనిపేర్లుఉన్నాయి. ఈఆలయానికి పిం^మిడ్ ఆకారంలో శిఖరం నిర్మించబడి ఉంది (అది ప్రస్తుతం లేదు). ఈ ఆలయానికి ఉత్త రంగా మరొక చిన్న గుడి ఉం డేది. అందులో అన్నపూర్ణ దేవి ప్రతిమ ఉండేది. ఇప్ప టికీ ఈఆలయంలో గణపతి, మత్స్యావతా రం, చతు ర్ముఖలింగం, సూర్య, విష్ణు, నంది మొద^లైన విగ్రహాలున్నాయి. కాబట్టి విద్యానాథుడు దీన్ని త్రిలింగ దేశా నికి ఒక సరిహద్దుగా కీర్తించాడు.

## జూరాల డ్యామ్ నుంచి నీరు లీకేజీ



మహబూబ్‌నగర్, జనవరి21(నినాదం): ఓ వైపు కృష్ణా నదిలో నీటిని ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోతున్నా పట్టించుకోని కాంగ్రెస్ సర్కార్.. మరో వైపు ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వృధాగా కృష్ణమ్మ దిగువకు పోతున్నది. తెలంగాణలో కృష్ణా నదిపై ఉన్న తొలి ప్రాజెక్టు అయిన ప్రియదర్శిని జూరాల డ్యామ్ నుంచి నీరు లీక్ అవుతున్నది. ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేయించకపోవడంతో తుప్పు పట్టి, రబ్బర్‌లు ఊడిపోయాయి. దీంతో మొత్తం 12 క్రస్ట్ గేట్ల నుంచి నీరు దిగువకు పోతున్నది. ఇందులో 8 గేట్ల రోప్ దెబ్బతిన్నది. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జూరాల ప్రాజెక్టును 1995లో ప్రారంభించారు. 9.68 టీఎంసీల సామర్థ్యంతో దీనిని నిర్మించారు. ఇటీవల కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జలాశయం నిండు కుండలా ఉంది. అయితే పాలకుల నిర్లక్ష్యం ప్రాజెక్టును వెంటాడుతున్నది. క్రస్ట్ గేట్లకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో తుప్పుపట్టి గేట్లకు అమర్చిన రబ్బర్లు ఊడిపోయాయి. దీంతో ఆ ప్రాతంలో నీరు లీకవుతుండటంతో క్రమంగా ప్రాజెక్టు ఖాళీ అతువున్నది. వేసవి నాటికి పరిస్థితి ఇలాగే కొనసాగితే జూరాలపై ఆధారపడిన ప్రజలకు నీటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది.

## జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ వివాదం

**ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

**హైదరాబాద్,జనవరి21(నినాదం)** నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఫోటోలతో ఫ్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని.. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి, సిటీ ఇన్‌చార్జ్ మినిస్టర్ ఫోటోలను లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎక్కడా కూడా ప్రోటోకాల్ పాటించడం లేదని, ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

## మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

**మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ఘటన**

**మహబూబ్‌నగర్,జనవరి21(నినాదం):** వైద్యం కోసం వెళ్లిన ఓ మహిళపై ఓ నర్సు దాష్టీకం ప్రదర్శించింది. ఇష్టమొచ్చినట్లు తిడుతూ చేయి కూడా చేసుకుంది. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు మహిళ ఆత్మహత్యకు పాల్పడిరది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో మంగళవారం ఉదయం ఈ విషాదకర ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. దామరగిద్ద మండలం కందేన్‌పల్లికి చెందిన నారమ్మ (32) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. దీంతో సోమవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. అయితే రాత్రి సమయంలో విధుల్లో ఉన్న ఓ నర్సు నారమ్మపై దౌర్జన్యం ప్రదర్శించింది. ఆమెను ఇష్టం వచ్చినట్లు తిట్టడమే కాకుండా చేయి కూడా చేసుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి అని బాత్‌రూంలోకి వెళ్లింది. కానీ ఎంతసేపటికీ బయటకు రావడంతో బంధువులు తలుపులు బద్దలగొట్టి చూడగా ఉరేసుకుని నారమ్మ కనిపించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, నర్సు దుర్భాషలాడుతూ చేయి చేసుకుందనే మనస్తాపంతోనే ఆత్మహత్య చేసుకుందని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

# రియల్‌ఎస్టేట్ బ్రోకర్‌పై చేయిచేసుకున్న ఎంపీ ఈటల

మేడ్చల్ ,జనవరి21(ఆర్ఎన్ఎ): రియల్ ఎస్టేట్ బ్రోకర్‌పై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేయి చేసుకోవడం సంచలనంగా మారింది. జిల్లాలోని పోచారం మున్సిపాలిటీ ఏకశిల నగర్‌లో ఎంపీ పర్యటించారు. ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్ పేదల భూములు కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీకి విన్నవించారు. ఈ నేపథ్యంలో పేదల భూములు కబ్జా చేయడంతో ఆగ్రహించిన రాజేందర్ స్థిరాస్తి వ్యాపారిపై దాడి చేశాడు. ఇదే సమయంలో ఎంపీ అనుచరులు, బాధితులు సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారిపై దాడికి పాల్పడ్డారు. కాగా, రద్దయిన ఏకశిల వెంచర్లో రియల్ బ్రోకర్స్ అమాయక ప్రజలకు ప్లాట్లు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ ఈటల బ్రోకర్లపై చేయి చేసుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



## చిలుకూరు ఆలయంలో ప్రియాంక

**హైదరాబాద్,జనవరి 21(నినాదం)** ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. సంబంధిత ఫొటోలను సోషల్ విరీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్టు తెలిపారు. లాస్ ఏంజెలెస్ నుంచి ఆమె కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చిన సంగతి తెలిసిందే. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న ÷రీఓః29 (వర్కింగ్ టైటిల్)లో ప్రియాంక హీరోయిన్‌గా ఎంపికయ్యారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. ఆ ప్రాజెక్టు కోసమే ఆమె హైదరాబాద్ వచ్చారంటూ నెట్టింట చర్చ జరిగింది. ఆ సినిమాని ఉద్దేశించే కొత్త ప్రయాణమని చెప్పినట్టు పలువురు సినీ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

### మహిళా కమిషన్‌కు
## వేణుస్వామి క్షమాపణలు

**నాగచైతన్య, శోబితలపై వ్యాఖ్యలు ఉపసంహరణ**

**హైదరాబాద్,జనవరి 21(నినాదం)** మహిళా కమిషన్ నోటీసులతో దెబ్బకు దిగి వచ్చిన వేణుస్వామి క్షమాపణలు చెప్పారు. అలాగే గతంలో తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. గతంలో నాగచైతన్య, సమంతలు ఎలా అయితే విడిపోయారో.. ఇప్పుడు నాగ చైతన్య, శోభితలు కూడా ఎక్కువ కాలం కలిసి ఉండరని జోష్యం చెప్పిన వేణు స్వామి.. ఉమెన్ కమిషన్ ముందు నాగ చైతన్య, శోభితలపై గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉమెన్ కమిషన్‌కు కూడా ఆయన క్షమాపణలు చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకూడదని వేణు స్వామిని ఉమెన్ కమిషన్ హెచ్చరించింది. నాగ చైతన్య, శోభితల ప్రేమ వ్యవహారం బయటికి రావడం, ఆ తర్వాత పెళ్లి అనేలా వార్తలు వచ్చిన నేపథ్యంలో వేణు స్వామి ఎప్పటిలానే ఆ జంటపై జోష్యం చెప్పి.. ఇద్దరూ మళ్లీ విడాకులు తీసుకుంటారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీలో తీవ్ర దుమారాన్ని రేపాయి. ఫిలిం జర్నలిస్టులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ఉమెన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఉమెన్ కమిషన్, వేణు స్వామికి నోటీసులు జారీ చేసింది. ఉమెన్ కమిషన్ నోటీసులను సవాలు చేస్తూ వేణు స్వామి హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు కూడా ఉమెన్ కమిషన్ ముందు హాజరు కావాల్సిందేనని తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేణు స్వామికి మరోసారి నోటీసులు జారీ చేసింది ఉమెన్ కమిషన్. దీంతో మంగళవారం ఉమెన్ కమిషన్ కార్యాలయానికి హాజరైన వేణు స్వామి.. గతంలో తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నానని తెలిపి, క్షమాపణలు కోరారు.

### డెహ్రాడూన్ పర్యటనలో
## పద్మారావుకు గుండెపోటు

**స్టంట్ వేసిన డాక్టర్లు..ప్రమాదం లేదని ప్రకటన**



**హైదరాబాద్,జనవరి 21(నినాదం)** డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు వైద్యులు చికిత్స చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఎలాంటి ప్రాణప్రాయం లేదని డాక్టర్లు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన హైద్రాబాద్‌కు రానున్నారు. తమ అభిమాన నేతకు గుండె పోటు వచ్చిందని తెలియడంతో పద్మారావు గౌడ్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురి అయ్యారు. పద్మారావు గౌడ్ ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలపడంతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండె పోటుకు గురయ్యారని తెలియడంతో బీఆర్ఎస్ నేతలు ఆయన ఇంటికి తరలి వెళ్తున్నారు. పద్మారావు గౌడ్ హెల్త్ కండిషన్?పై బీఆర్ఎస్ అధిష్టానం ఆరా తీసినట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### తెలంగాణకు చెందిన
## ఓ ట్రస్టుకు నోటీసులు

**గోపేశ్వర్,జనవరి21(నినాదం):**ఉత్తరాఖండ్‌కు చెందిన బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ తెలంగాణకు చెందిన ఓ ట్రస్టుకు నోటీసులు జారీ చేసింది. బద్రీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాలకు చెందిన నమోనాలను తెలంగాణలో నిర్మించేందుకు ఓ ట్రస్టు ప్లాన్ చేసింది. హిమాలయాల్లోని ఆ గుళ్ల నమోనాలను పునర్ సృష్టించవద్దు అని కమిటీ తన నోటీసులో పేర్కొన్నది. సోమవారమే ఆ నోటీసులు జారీ అయ్యాయి. ఆలయ కమిటీకి చెందిన మీడియా ఆఫీసర్ హరీశ్ గౌర్ ఆ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. ఆలయ కమిటీ ప్యానల్‌లోని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయ్ ప్రసాద్ తప్లియాల్ దానిపై సంతకం చేశారు. హిమాలయ పర్వతాల్లోని బద్రీనాథ్, కేదార్‌నాథ్ క్షేత్రాలను భక్తులు కొన్ని శతాబ్దాల నుంచి విజిట్ చేస్తున్నారని, అయితే ఆ ఆలయాలకు చెందిన నమోనాలను రీక్రియేట్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కమిటీ తన నోటీసులో తెలిపింది. రెండు వారాల్లోగా తమ నోటీసులకు స్పందించాలని బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ కోరింది. ఒకవేళ స్పందన లేని పక్షంలో.. సివిల్, క్రిమినల్ చర్యలు ఉంటాయని ఆలయ కమిటీ తన నోటీసులో పేర్కొన్నది.

## మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

**లక్షలాదిగా తరలివచ్చి పుణ్యస్నానాలు**

**50 లక్షల మందికి అన్నదానం చేయనున్న ఆదానీ**

**ప్రయాగ్‌రాజ్,జనవరి21(ఆర్ఎన్ఎ):**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో మహా కుంభమేళా మరింత వైభవంగా జరుగుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన, ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక సంఘటన లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ మహాకుంభమేళాకు భారత్‌తోపాటు విదేశాల నుంచి కూడా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. దీంతో కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు గౌరవాన్ని పెంచుతుంది. ఈసారి ఈ మహా సంగమంలో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమంలో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మహాకుంభ మేళా వేడుకలకు ఓ ప్రత్యేకత తీసుకురాబోతున్నారు. ఆయన త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన అనంతరం, 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేయబోతున్నారు. ఈ ప్రసాదాన్ని ఆయన స్వయంగా తన చేతులతో పంపిణీ చేయనున్నారు. అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో, మహాకుంభ మేళాలో లక్షలాది మందికి ఉచిత ప్రసాదం, ఆహార సదుపాయాలను అందించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ అదానీ ఈ రోజు ప్రయాగ్‌రాజ్ చేరుకోనున్నారు. అక్కడ ఆయన ఇస్కాన్ పండల్‌లో కొనసాగుతున్న భండారాలో సేవ చేస్తారు. దీంతోపాటు అదానీ గ్రూప్ పాఠశాలలు, ఆస్పత్రులు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆయన మహాకుంభ మేళాలో 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేసి, సామాజిక బాధ్యతను మరింత ప్రగాఢంగా అనుభూతి చెందనున్నారు. ఈ వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికత, విశ్వాసాన్ని పెంచేలా ఉంటాయని చెప్పవచ్చు. మహాకుంభ మేళాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో.. అనేక మతాల, సాంప్రదాయాల సమ్మిళితంగా మనసులను సాకారం చేసేందుకు ఇది ఎంతో మంచి అవకాశం. అదానీ ప్రస్తుత కార్యాచరణతో భక్తులకు తన సేవలను అందించడంలో భాగంగా, ఇస్కాన్, గీతా ప్రెస్ వంటి సంస్థలతో కలిసి అనేక దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళా వేడుకల్లో పలు ప్రముఖ వ్యక్తులు కూడా పాల్గొంటున్నారు. ఇటీవలే ఇన్ఫోసిస్ గ్రూప్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి కూడా ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. సుధా మూర్తి ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మహారాజా టెంట్‌లో బస చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ మహా కుంభమేళాలో 8 కోట్ల 30 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానం చేశారు.

### సమాచారం ఇవ్వకుండా
## ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ

**ఎమ్మెల్యే గోపీనాథ్ తీరుపై కార్పొరేటర్ల ఆగ్రహం**

**హైదరాబాద్,జనవరి 21(నినాదం):**నగరంలోని జూబ్లీహిల్స్‌లో మరోసారి ప్రోటోకాల్ వార్ నెలకొంది. రెహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్లు అడ్డుకున్నారు. పోలీసులకు కాంగ్రెస్ నేతలకు మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డి , మంత్రుల ఫోటోలతో ప్లెక్సీలు లేకుండా ఎమ్మెల్యే మాగంటి తీసివేస్తున్నారంటూ కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెహమత్‌నగర్‌లో ఆందోళనకు దిగిన స్థానిక కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గోపీనాథ్ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. గత మూడు నెలలుగా షాదీముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్‌లు వచ్చినప్పటికీ సంతకాలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే చెక్‌లపై సంతకాలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలు తప్పకుండా ఉండాలన్నారు. షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేసే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వం ఫోటోలు లేకుండా ప్రైవేటు కార్యక్రమంలా నిర్వహిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాలపై స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని.. కానీ ఇంగితజ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఎమ్మార్వో ఆఫీసులో 500లకు పైగా చెక్‌లు ఉన్నాయని.. వాటిని పంపిణీ చేయకుండా.. కావాలనే కాలయాపన చేస్తూ పేద ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి మండిపడ్డారు.

## కుంభమేళాలో వివిపిల తాకిడి

**ఫిబ్రవరి 5న మోడీ రాక**

**న్యూఢల్లీ,జనవరి 21(నినాదం)** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు. షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఈ సందర్భంగా ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారంనాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహి స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## కుబేరలో బిచ్చగాడి పాత్రలో ధనుష్

**దర్శకుడు శేఖర్ కమ్ముల వెల్లడి**

**హైదరాబాద్,జనవరి 21(నినాదం):** శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కుబేర' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి శేఖర్ కమ్ముల ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ కథ ధనుష్‌కు చెప్పడానికి కాస్త సంకోచించినట్లు ఆయన తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'కుబేర' కథ సిద్ధమైంది. బిచ్చగాడి పాత్ర గురించి ధనుష్‌కు ఎలా చెప్పాలా?అని కాస్త సంకోచించా! ఎందుకంటే అసలు నేను ఆయనకు తెలుసో లేదోనన్న అనుమానం కూడా నన్ను వెంటాడిరది. నేను ఆయనకు ఫోన్ చేయగానే, ధనుష్ నన్ను ఆశ్చర్యపరిచారు. నేను తీసిన వాటిలో ఆయన ఫేవరెట్ మూవీలు, అందులోని సన్నివేశాల గురించి మాట్లాడటం మొదలు పెట్టారు. ధనుష్‌లాంటి నటుడితో పనిచేయడం సంతోషంగా ఉంది' అని శేఖర్‌కమ్ముల చెప్పుకొచ్చారు. ఇక వరుస చిత్రాలతో బిజీగా ఉన్న రష్మిక కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఆమె గురించి మాట్లాడుతూ.. 'రష్మిక చాలా కష్టపడతారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు ముంబయిలో ఆమె 'యానిమల్' మూవీ డబ్బింగ్ చెబుతున్నారు. అదే సమయంలో 'పుష్ప2' షూటింగ్ కూడా జరుగుతోంది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు విరామం లేకుండా ప్రయాణిస్తూనే ఉన్నారు. 'కుబేర' సెట్‌కు వచ్చినప్పుడు ఒక్కరోజు కూడా ఆమెలో నీరసం, నిస్సత్తువ కనిపించలేదు. నిజంగా ఆమె ఒక మెరుపు. ఇందులో విరీ పక్కింటి అమ్మాయిగా రష్మిక కనిపిస్తారు. ఇప్పటివరకూ రష్మిక, ధనుష్ కలిసి నటించడం చూడలేదు. ఇందులో వారి స్క్రీన్ ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది' అని శేఖర్ కమ్ముల అన్నారు.
ఇదొక భిన్నమైన సోషల్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఇందులో ధనుష్ మునుపెన్నడూ చేయని కొత్త పాత్రలో కనిపించనున్నారు. రాజకీయాంశాలకూ ఇందులో పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. పైకి బిచ్చగాడిగా (ధనుష్) కనిపిస్తున్న వ్యక్తి ఎవరు? అతను ఎందుకు అలా మారాల్సి వచ్చింది? అతని నేపథ్యం ఏంటన్నది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నాగార్జున ఇందులో ఈడీ అధికారి పాత్ర పోషిస్తున్నట్లు టాక్.